క్లుప్తంగా

ఘనంగా ఈదమ్మతల్లి కల్యాణ మహోత్సవం



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలో ఈదమ్మతల్లి కల్యాణ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు చల్ల గురుగుల రఘుబాబు, రత్నపురం బలరాం, రత్నపురం శ్రీశైలం, లక్ష్మీనారాయణ, నీలం రమేష్, శంకర్, పెంటయ్య పాల్గొన్నారు.

1న బంజారా ఆత్మీయ సమ్మేళనం

రాజాపేట : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జూలై 1న గోర్ బంజారా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంజీనాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గిరిజన నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏహెచ్‌పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో జరిగే సమ్మేళనానికి పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

'జీనియస్'లో గ్రీన్ డే



గ్రీన్ రంగు దుస్తులతో చిన్నారులు

భువనగిరి : పట్టణంలోని జీనియస్ స్కూల్‌లో గ్రీన్ డే సందర్భంగా శనివారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రీన్ రంగు దుస్తులను ధరించి ఇంటి నుంచి తీసుకొచ్చిన మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు మొక్కల పెంపకం, సంరక్షణ, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.స్వర్ణలత, ఏఓ జి.రవి, అకాడమిక్ ఇన్‌చార్జ్ జయేష్ పాటిల్, పీఈటీలు శ్రీకాంత్, రమేష్, ఉపాధ్యాయులు తులసి, దీప, స్వాతి, అలువేలు మంగ, సాయిరాణి, భార్గవి పాల్గొన్నారు.

రమణేశ్వరంలో అభిషేకాలు

భువనగిరి రూరల్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి రమణేశ్వర ఆలయంలో సిద్ధగురు శివశక్తి షిరిడీ సాయి అనుగ్రహ మహా పీఠాధిపతి రమణానంద మహర్షి ఆధ్వర్యంలో శనివారం 2వేల శివలింగాలకు ద్విసహస్ర ఘటాభిషేకం విశేష ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ధ్యానం, మార్మిక జ్ఞాన ప్రవచనం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని పూజలు



పూజలు చేస్తున్న కురుమ సంఘం నాయకులు

యాదగిరిగుట్టరూరల్ (ఆలేరురూరల్) : ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ ఆలేరు పట్టణంలోని శివాలయంలో కురుమ సంఘం నాయకులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్ల కురుమలకు మంత్రివర్గ విస్తరణలో సముచిత స్థానం కల్పించాలన్నారు. ఆలేరు సేవకుడిగా పనిచేస్తున్న ఐలయ్యకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కురుమ సంఘ పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, నర్సింహులు, శ్రీనివాస్, పర్వతాలు, రాములు, శ్రీకాంత్, రవి, భాస్కర్, మల్లేష్, నాగయ్య, సతీష్, ఉపేందర్ ఉన్నారు.

దండోరా రజతోత్సవాలను జయప్రదం చేయాలి

మోటకొండూర్ : జూలై 7న నిర్వహించే ఛలో హైదరాబాద్ దండోరా రజతోత్సవాలను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో దండోర రజతోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భైరపాక నాగరాజు, వెల్మజాల యాదయ్య, నాయకులు వంగపల్లి చిరంజీవి, మైసయ్య, గంధమల్ల అశోక్ ఉన్నారు.

ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురంలో గల శ్రీఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీని శనివారం లెక్కించారు. 100 రోజులకుగాను రూ.10.12లక్షల ఆదాయం సమకూరినట్లు ఈఓ మోహన్‌బాబు తెలిపారు. లెక్కింపును దేవాదాయశాఖ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి మహేందర్‌కుమార్ పర్యవేక్షించారు.

గురుకుల భవనాలను త్వరలో ప్రారంభిస్తాం

• ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



సర్వేల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం : సర్వేల్ గురుకుల విద్యాలయంలో నిర్మాణం పూర్తయి నిరుపయోగంగా ఉన్న భవనాలను త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సర్వేల్ గురుకుల విద్యాలయం, జెడ్పీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వేల్ గురుకుల విద్యాలయంలో నూతనంగా నిర్మించి నిరుపయోగంగా ఉన్న భవనాలను పరిశీలించారు. పాఠశాలలో భవనాలు నిరుపయోగంగా ఉండటాన్ని నాదృష్టికి ఎందుకు తీసుకురాలేదని అధికారులు, ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నచిన్న పనులు పూర్తి చేసి 10నుంచి 15రోజుల్లో ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. అందుకు కావాల్సిన వసతులు కల్పిస్తామన్నారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా జెడ్పీ పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, ప్రిన్సిపాల్ వెంకటేశం, ప్రేంచందర్‌రెడ్డి, వెంకటేశం, శంకర్‌రెడ్డి, సతీష్‌కుమార్, షేక్ షబ్బీర్, చంద్రయ్య, లింగస్వామి, నర్సింహ ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతులు

మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి పలువురు సమస్యలపై శనివారం వినతులు అందజేశారు. ఎంపీపీ గుత్త ఉమాదేవిప్రేంచందర్‌రెడ్డి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతివెంకటేశం మండల అభివృద్ధికి నిధులు మంజురు చేయాలని వినతి అందజేశారు. సంస్థాన్‌నారాయణపురం, రాచకొండ రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు.

విద్యుత్ సమస్య లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి

• ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట : విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట : వర్షాకాలంలో ప్రజలకు ఎక్కడా విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని, అధికారులు తన సొంత పనిగా భావించి విద్యుత్ సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎక్కడైతే ఇనుప స్తంభాలు ఉన్నాయో వాటిని మార్చి సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణ, గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో విద్యుత్ బిల్లులు అర్హులందరికీ అందేటట్లు చేయాలని, ఆయా మండలాల్లో లూజ్‌లైన్ల సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ఆలేరు నియోజకవర్గంలోని విద్యుత్ శాఖ ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

వివేకానందుడి స్ఫూర్తితో ముందుకు సాగాలి

రాజాపేట : స్వామి వివేకానందుడి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం మండలంలోని రఘునాథపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన నోట్ పుస్తకాల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. రఘునాథపురం యువత స్ఫూర్తిదాయకమని, ఇలా ప్రతీ యువకుడు ముందుకు సాగితే ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, హెచ్ఎం మాధవరెడ్డి, మాజీ కార్పొరేటర్ బీ.వెంకటేశ్వరావు, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు బల్ల యాదేష్, ఉపాధ్యక్షుడు బింగి రాజు, రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, నరేష్, బాలరాజుగౌడ్, సుధాకర్, కిరణ్, ప్రశాంత్, గణేష్ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

బొమ్మలరామారం : రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని ఖాజీపేట్ నుంచి జలాల్‌పూర్ వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో కలసి శనివారం పరిశీలించి మాట్లాడారు. రోడ్డు పనులు వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వారి వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ముమ్మరంగా భవన నిర్మాణ పనులు



రామన్నపేటలో నిర్మిస్తున్న సింగిల్‌విండో భవనం

రామన్నపేట : మండలకేంద్రంలో చేపట్టిన వ్యవసాయ సహకార పరపతి సంఘం(సింగిల్‌విండో) భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రస్తుతం భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. సెప్టెంబర్ రెండో వారంలోగా నూతన భవనాన్ని ప్రారంభించే విధంగా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. రామన్నపేట వ్యవసాయ సహకార సంఘంలో నాలుగువేల మంది సభ్యులు ఉన్నారు. ఎనిమిది సంవత్సరాలుగా సంఘం లాభాల బాటలో నడుస్తుంది. అదే విధంగా మండలంలోని రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో సమకూర్చడం ద్వారా సంఘం రైతులు మన్ననలు పొందుతున్నారు.

మోడల్ భవన నిర్మాణానికి శ్రీకారం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడాలేని విధంగా సింగిల్ భవన నిర్మాణానికి ప్రస్తుత పాలకవర్గం పూనుకుంది. భవన నిర్మాణం కోసం మండల కేంద్రంలో భువనగిరి రోడ్డులో రూ.1.25కోట్లతో ఎకరం స్థలాన్ని కొనుగోలు చేశారు. ఆ స్థలంలో రూ.1.50కోట్ల అంచనా వ్యయంతో నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 4200 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండస్తులలో భవనాన్ని నిర్మిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో గోదాములు, సెకండ్ ఫ్లోర్‌లో చైర్మన్, సీఈఓ చాంబర్లు, సేఫ్‌లాకర్ రూం, మీటింగ్‌హాల్, వేయిటింగ్‌హాల్, స్టాఫ్ కౌంటర్లు వచ్చే విధంగా డిజైన్‌ను రూపొందించారు. రెండు ఫ్లోర్లకు సంబంధించిన స్లాబ్, బ్రిక్‌వర్క్ పూర్తయ్యింది. ప్లాస్టరింగ్ పనులు ముగింపు దశకు చేరారు. ఫ్లోరింగ్ ఎలక్ట్రిషన్, కలరింగ్ పనులు చేయాల్సిఉంది. కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా పూర్తి చేశారు. అయితే సెప్టెంబర్ రెండో వారంలోగా భవనాన్ని ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : పట్టణంలో గాంధీ గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే వేడుకలను పురస్కరించుకొని జూలై 1న నిర్వహించే ఆరోగ్య సదస్సును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శనివారం సదస్సుకు సంబంధించిన కరపత్రాలను స్థానికంగా ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీబీ కృష్ణారావు, డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ప్రతినిధులు యానాల ప్రభాకర్‌రెడ్డి, సుర్వి నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నూతన చైర్మన్‌ను సన్మానిస్తున్న రైతులు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని రామాజీపేట గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా జాగిల్లపురం దశరథ, డైరెక్టర్‌లుగా కల్లూరి శిరీష శంకర్‌రెడ్డి, కల్లెపల్లి శ్రీశైలం, మక్కల నాథంను ఎన్నుకున్నారు. అనంతరం చైర్మన్‌ను మాజీ సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్ సన్మానించారు. కార్యక్రమంలో రైతులు, డైరెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

అనంతారం పాల సంఘం చైర్మన్‌గా యాదయ్య



డైరెక్టర్లతో చైర్మన్ యాదయ్య

గుండాల : మండలంలోని అనంతారం గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా నూనె ముంతల యాదయ్యను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా డైరెక్టర్లుగా చొప్పరి శ్రీశైలం, ఎస్‌కె.అక్బర్‌ను ఎన్నుకున్నట్లు నూతన చైర్మన్ తెలిపారు. అలాగే బ్రాహ్మణపల్లి గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా గవ్వల గంగరాజును ఎన్నుకున్నట్లు తెలిపారు. డైరెక్టర్లుగా ముత్యం సోమయ్య, బాకి రామనర్సయ్య, గవ్వల గంగరాజు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాజరత్నం, సోమనర్సయ్య, ఇబ్రహీం, శ్రీను, రామచంద్రు, భిక్షం, రాజిరెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన ఎంపీ, ఎమ్మెల్యే



శ్రావణిని అభినందిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

బీబీనగర్ : మండల పరిధిలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ 3వ సంవత్సరం చదువుతున్న మండలంలోని జంపల్లి గ్రామానికి చెందిన శ్రావణిని ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. శనివారం ఎయిమ్స్ సందర్శనలో భాగంగా ఎంపీ, ఎమ్మెల్యేలు వార్డులు తిరుగుతున్న క్రమంలో జంపల్లికి చెందిన శ్రావణి గైనకాలజీ విభాగంలో విద్యార్థులో పాటు శిక్షణ తీసుకుంటుండగా వారితో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడ మీది అని శ్రావణిని అడగగా బీబీనగర్ మండలం జంపల్లి గ్రామం అని చెప్పడంతో ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. మన ప్రాంత వాసి ఎయిమ్స్‌లో చదువుతుండడం గర్వకారణమని తనతో కలిసి ఫొటో దిగి అభినందించారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాంలింగంపల్లి గ్రామానికి చెందిన రమావత్ రాజునాయక్ కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా ఎమ్మెల్యే సహకారంతో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షల ఎల్ఓసీని హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, జిల్లా నాయకుడు సామ మధుసూదన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బంటు గణేశ్, గుగులోతు మహిపాల్‌నాయక్, రాంబాబునాయక్, రమేశ్‌నాయక్, వెంకటేశ్‌నాయక్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి అధికారులు కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అంజయ్య

అడ్డగూడూరు : గ్రామాల అభివృద్ధికి అధికారులు కృషిచేయాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు సంవత్సరాల కాలంలో వివిధ శాఖల అధికారులు గ్రామాల అభివృద్ధికి చేసిన సేవలను గుర్తుచేశారు. అనంతరం అధికారులు సమావేశంలో తమ నివేదికలను చదివి వినిపించారు. ఎంపీపీ, జెడ్పీటీసీల పదవీకాలం వచ్చేనేల 4న ముగుస్తుండడంతో వారిని ఎంపీడీఓ శంకరయ్య ఆధ్వర్యంలో మండల అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ జోసఫ్, మండల వైద్యాధికారి నరేష్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని వినతి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రామన్నపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి స్థాయిని వంద పడకలకు పెంచి ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం నాయకులు జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ గంగాధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆసుపత్రి భవనాలు శిథిల దశకు చేరుకున్నాయని, 30డాక్టర్ పోస్టులు ఉండగా కేవలం ముగ్గురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతన భవనాల నిర్మాణానికి సరిపడా నిధులు మంజూరు చేయాలని, యుద్ధ ప్రాతిపదికన డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఆయన వెంట జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, కూరెళ్ల నర్సింహాచారి, గాదె నరేందర్, కందుల హన్మంత్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, నాగేష్, పిట్టల శ్రీనివాస్, అప్పం సురేందర్ ఉన్నారు.

లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యం



ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కౌన్సిలర్ శ్రీధర్‌బాబు, ట్రాన్స్‌కో ఏఈ సతీష్

చౌటుప్పల్ : కాలనీల్లో నెలకొన్న లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, ట్రాన్స్‌కో ఏఈ సతీష్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని విద్యానగర్‌కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను శనివారం వారు ప్రారంభించి మాట్లాడారు. స్థానికుల నుంచి వచ్చే విజ్ఞప్తులకు తక్షణమే స్పందిస్తున్నామన్నారు. అనంతరం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షుడు మండలోజు సుభాష్‌చారి, మాజీ అధ్యక్షుడు ఢిల్లీ శంకర్‌రెడ్డి, వీసం చంద్రారెడ్డి, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముత్యాల హన్మంతరెడ్డి, కోశాధికారి వనం రాజు, ప్రతినిధులు కొంపల్లి వెంకట్‌రెడ్డి, వీసం నర్సింహారెడ్డి, ఎం.సదానందచారి, దాడి సురేందర్‌రెడ్డి, దండెం సత్తిరెడ్డి, దామోదర్, లైన్‌మెన్ సత్తిరెడ్డి, ఏఎల్‌ఎం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

శ్రీనివాస్ మృతికి సంతాపం

మోత్కూరు : మాజీ మంత్రి డి.శ్రీనివాస్ మృతి పట్ల ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి సంతాపం ప్రకటించారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మూసీ ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు, తమ స్వంత గ్రామమైన మండలంలోని దత్తప్పగూడెంలో 4ఎకరాలు నివేశన స్థలాలకు శ్రీనివాస్ మంత్రిగా ఉన్న హయాంలో మంజూరు చేసినట్లు గుర్తుచేశారు.

జూలై 3న సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం

చౌటుప్పల్ : పట్టణంలో జూలై 3న సింగిల్ విండో ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సంఘం సీఈఓ ఎరుకల రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రైతుబంధు సమస్యలు, సాగులో లేని భూములకు రైతుబంధు వంటి అంశాలపై పీఏసీఎస్ స్థాయిలో చర్చించేందుకు సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

చౌటుప్పల్ : పట్టణంలో కందర క్షీణిత వ్యాధిగ్రస్తులకు పలువురు దాతలు సమకూర్చిన నిత్యావసర సరుకులనుశనివారం జిల్లా ఉపవైద్యాధికారి యశోద, ఎస్‌బీఐ మేనేజర్ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో కత్తుల బాలకృష్ణ, తాడూరి పరమేష్, వసంతకుమారి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్‌కు ఘన నివాళి

గుండాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొంగు శ్రీశైలం, మాజీ జెడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డి, నాయకులు కోలుకొండ రాములు, తాండ్ర శోభన్‌బాబు, బాశెట్టి వీరస్వామి, రాజు పాల్గొన్నారు.

ఘనంగా బలిదాన్ దివాస్

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో జన సంఘ్ వ్యవస్థాపకుడు దివంగత శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పక్షోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్‌రెడ్డి తల్లి సుజాత, తండ్రి నర్సిరెడ్డితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాగం సత్తిరెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మోటకొండూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో శనివారం జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మోర్చా మండల అధ్యక్షుడు భూమండ్ల సతీష్, ఆలేటి నాగరాజు, మల్ల అశోక్ ఉన్నారు.

రియల్టర్లపై చర్యలు తీసుకోవాలి

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని వీరులచెరువు నుంచి గొలుసు కట్టుచెరువు కాల్వలో సిమెంట్ పైపులు వేసి పూడ్చుతున్న రియల్టర్‌లపై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు శనివారం డిమాండ్ చేశారు. స్థానిక వీరుల చెరువు నుంచి బీసీ బాలుర హాస్టల్, మారెమ్మ గుడి మీదుగా గొలుసు కట్టు చెరువులు కొత్త చెరువు, బూతుకుంటల వరకు చెరువు కాల్వ ఉందని, కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్‌లు చేయడానికి కాల్వలో సిమెంట్ పైపులు వేసి పూడ్చుతున్నారని అన్నారు. తక్షణమే ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్) : ఆలేరు మండలంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, నాయకులు శ్రీనివాసరాజు, జానమ్మ, స్వామి, ఆంజనేయులు, ఒడయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, పెన్షన్లకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.300లను రూ.3వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ జూలై 3న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. శనివారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

వివక్ష పోవడానికే పౌరహక్కుల దినోత్సవం



భువనగిరి రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్



గుండాల : తుర్కలశాపురంలో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

భువనగిరి రూరల్ : దళితులపై కొనసాగుతున్న వివక్ష పోవడానికి పౌర హక్కుల దినోత్సవం ఉపయోగపడుతుందని ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ అంజిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల్లో అసమానతలను తొలగించేందుకు ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణాగౌడ్, పులిగిల్ల బాలయ్య, పల్లెర్ల వెంకటేశ్, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ప్రీతి, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అధికారులు దళితవాడలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను, అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని అవగాహన కల్పించారు. సభలో ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు, ఏపీఓ ఇమ్మానేయల్, ఐబీఏఈ పరమేశ్వర్, డీపీ వార్డెన్ రమణాకర్‌రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాసన్, పీసీ సైదులు, పంచాయతీ కార్యదర్శి రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ సుమన్ మాట్లాడుతూ.. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని అన్నారు. కార్యక్రమంలో ఏఈఓ అశోక్, ఐకేపీ సీసీ లక్ష్మణ్, హాస్టల్ సంక్షేమ అధికారి ప్రసన్నకుమార్, దళిత కాలనీవాసులు కురుమేటి యాదయ్య, ఎల్లయ్య, సాయిలు, శంకర్, మొగులయ్య, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని అజింపేట గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ గ్రామస్తులకు పౌరహక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ ఉపేందర్, కార్యదర్శి స్వామి, ఆశవర్కర్లు పద్మ, మాధవి పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు



రాజాపేట : హెచ్ఎం మహేందర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది



ఆత్మకూరు(ఎం) : ఉద్యోగ విరమణ పొందిన ప్రతాప్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న విద్యార్థులు

రాజాపేట : అంకితభావంతో పనిచేసిన వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఎంపీపీ బాలమణి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం బూర్గు మహేందర్‌రెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మహేందర్‌రెడ్డి అరుణ దంపతులను పాఠశాల అధ్యాపక బృందంతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు పార్టీల నాయకులు, విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం సట్టు జయంత, ఎంపీటీసీ రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ రేణుక, ఎంఈఓ కృష్ణ, మాజీ ఎంఈఓలు బల్ల దామోదర్, వంచ ఉపేందర్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జి.మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం ప్రతాప్‌రెడ్డికి సన్మానం

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కొరటికల్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గెజిటెడ్ హెచ్ఎం తేరా ప్రతాప్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని శనివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంను ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ మొలుగూరి సత్యలక్ష్మి, కప్రాయపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయు దు డి.వెంకన్న, ఉపాధ్యాయులు స్వామి, రవి, వరప్రసాద్, శ్రీనువాసచారి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.